విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 13 - 12 - 2024

# సాగునీటి ఎన్నికలకు సర్వం సిద్ధం

# గెజిట్ విడుదల చేసిన కలెక్టర్

అనంతపురం, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
రెండు దఫాలుగా వాయిదా పడిన సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఎట్టకేలకు నోటిఫికేషన్ జారీ అయింది. కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ బుధవారం గెజిట్ విడుదల చేస్తూ ఉత్తర్వు వెలువరించారు. ఈ విషయాన్ని హెచ్చెల్సీ ఎస్‌ఈ రాజశేఖర్ అధికారికంగా ధ్రువీకరించారు. ఈనెల 14న సాగునీటి వినియోగదారుల సంఘాలకు (డబ్ల్యూయూఏ), 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎంపిక జరగనుంది. ప్రాజెక్టు కమిటీల ఎంపికపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీనికి ప్రత్యేక నోటిఫికేషన్ వెలువడనుంది. ఇదిలా ఉండగా.. ఈ ఎన్నికల నిర్వహణ కోసం జలవనరులు, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సర్వం సిద్ధం చేశాయి. క్షేత్రస్థాయిలో ఏ సమస్య, వివాదం తలెత్తకుండా వీలైనంత మేర ఏకగ్రీవంగా కమిటీలను ఎంపిక చేయడానికే మొగ్గు చూపుతున్నారు. ఇందుకు ఆయకట్టుదారులతో సమన్వయ సమావేశాలు సైతం నిర్వహించారు.

అధికారుల నియామకం

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు జలవనరులు, రెవెన్యూ శాఖల పరిధిలో డీఈఈ, ఏఈఈ, తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లను ఎన్నికల అధికారి (ఈఓ), అదనపు ఎన్నికల అధికారులు (ఏఈఓ), ప్రొసైడింగ్ అధికారులుగా (పీఓ) నియమించారు. వీరందరికి గత నెల 15న గుంతకల్లు, 20న అనంత, 22న కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ల వారిగా శిక్షణలు పూర్తి అయ్యాయి. తాజాగా..అన్ని మండల స్థాయిల్లో పీఓలకు తర్ఫీదు పూర్తి అయింది. జలవనరుల శాఖ ఈఈ, ఆర్డీఓలను ఎన్నికల పర్యవేక్షకులుగా నియమించారు.



155 సంఘాలకు ఎన్నికలు

తాజా నోటిఫికేషన్ ఆధారంగా తరిచి చూస్తే.. అనంతపురం జిల్లావ్యాప్తంగా 155 సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో 149 డబ్ల్యూయూఏ, ఆరు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. ఆ 149 డబ్ల్యూయూఏలల్లో..హెచ్చెల్సీ ప్రాజెక్టులో 54, మధ్య తరహా ప్రాజెక్టులో ఆరు, చిన్ననీటి ప్రాజెక్టులో 89 చొప్పున ఉన్నాయి. ఇక ఆరు డిస్ట్రిబ్యూటరీ కమిటీలల్లో.. హెచ్చెల్సీ పరిధిలో హెచ్‌ఎల్‌ఎంసీ, ఎమ్పీఆర్ దక్షిణ, ఉత్తర, గుంతకల్లు ఉప కాలువ (జీబీసీ), తాడిపత్రి ఉప కాలువ (టీబీసీ), ఆలూరు ఉప కాలువ(ఏబీసీ) ప్రకారం ఉన్నాయి. ఈ నెల 14న 149 సంఘాలకు, 17న ఆరు కమిటీలకు ఎన్నికలు పూర్తి కానున్నాయి.

## 'రైతు పోరుబాట'ను విజయవంతం చేద్దాం




అనంతపురం, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
అనంతపురం కార్పొరేషన్: కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో దగా పడ్డ రైతన్నకు అండగా నిలిచేందుకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన రైతు పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ టాస్క్‌ఫోర్స్ సభ్యుడు రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి రైతులకు తీరని అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఒక్కొక్కరికి రూ.20వేలు పెట్టుబడి సాయాన్ని అందిస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లాలో వ్యవసాయంపైనే ఎంతో మంది ఆధారపడ్డారన్నారు. గడిచిన ఆరు నెలల్లో అతివృష్టి, అనావృష్టితో తీవ్రంగా నష్టపోయా-రన్నారు. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు దివాళా తీసే పరిస్థితి నెలకొందన్నారు. అరకొరగా పండిన పంటను అమ్ముకోలేక అవస్థలు పడుతున్నా..ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు విస్మరించారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రంలో ఏదో ఒక వివాదాన్ని తీసుకువచ్చి ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతులున్న ప్రాంతాల్లోనే వారి సమస్యలను పరిష్కరించుకునేలా అప్పటి సీఎం వైఎస్ జగన్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో మంజూరు చేశారన్నారు. అందరికీ అన్నం పెట్టే రైతన్నకు మేలు చేసేందుకు పార్టీ ఆదేశాలతో ఈ నెల 13న జిల్లాకేంద్రంలో చేపట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బొనాల రఫి, లబ్బే రాఘవ, రామ్మోహన్‌గౌడ్, హనుమంతరెడ్డి, హిదయతుల్లా, బెస్త వెంకటేష్, నరేంద్ర, రమణ, రాఘవ, భాస్కర్, చంద్రాయుడు, తేజ, దాదూ, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి.. కళ్యాణదుర్గం ఎమెల్యే అమిలినేని సురేంద్రబాబు.

కళ్యాణదుర్గం, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఇక్కడ ఉన్న యువత కోసం ఉద్యోగ ఉపాధి కల్పిసా- _మని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈనెల 13 14 తేదీలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు గురువారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఉ ద్యోగ అవకాశాలు లేక యువత అందరికీ కూడా చదువుకున్న చదువుకు ఉపాధి లేక నిరుద్యోగంగా మిగిలిపోయి ఇబ్బందులు పడుతూ ఇతర ప్రాంతాలకు ఉద్యోగక అవకాశాల కోసం నాన ఇబ్బందులతో పడుతున్నామని ఎన్నికల సమయంలో యువత తన దృష్టికి తీసుకు వచ్చిందని ఎన్నికలలో యువతకు ఇచ్చిన హామీలలో భాగంగా కళ్యాణదుర్గంలోనే ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని సురేంద్రబాబు ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశారు ఇతర రాష్ట్రాలకు చదువుకున్న యువత ఇంటర్వ్యూలకు వెళ్లి పడే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పెద్దపెద్ద పెద్ద పెద్ద కంపెనీలతో సమన్వయం చేసుకొని వాటిని కళ్యాణదుర్గానికి ఆహ్వానించి ఇక్కడే ఇంటర్వ్యూలు నిర్వహించే విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని కాబట్టి ఈనెల 13 14 తేదీలలో కళ్యాణదుర్గంలోని దొడగట్ట రోడ్డులో



గల జ్ఞాన భారతి విద్యా మందిరంలో ఈ జాబ్ మేళా ను నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు యువతకు తెలియజేశారు

## 10 మంది పేకాట రాయళ్లు అరెస్ట్... రూ. 29,000/- నగదు స్వాధీనం





తాడిపత్రి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీ జగదీశ్ ఆదేశాల మేరకు తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సిఐ ఎస్.శివ గంగాధర్ రెడ్డి, ఎస్ఐ ధరణిబాబు మరియు సిబ్బంది సజ్జలదిన్నె గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేశారు. వారి నుండి రూ. 29,000/- నగదు స్వాదీనం చేసుకున్నారు.

పేకాటరాయుళ్ల వివరాలు :
1. పొలిమేర రంగస్వామి రెడ్డి, పులి ప్రొద్దుటూరు, తాడిపత్రి మండలం 2. తప్పల కేశవ, ఎల్లనూర్ రోడ్డు, తాడిపత్రి టౌన్ 3. %ఖ%.నాగయ్య, చుక్కలూరు గ్రామం, తాడిపత్రి మండలం 4. బత్తుల శేఖర్, తాడిపత్రి టౌన్ 5. % ఐ % . శేఖర్, తాడిపత్రి టౌన్ 6. దూదేకుల దస్తగిరి, చీమలవాగుపల్లి గ్రామం, పెద్దపప్పూరు మండలం,7. పల్లె గోపాల్ రెడ్డి, ఎల్లనూర్ రోడ్డు, తాడిపత్రి మండలం 8. చిద్దుల మార్కాపురం రెడ్డి, బోదయపల్లి గ్రామం, తాడిపత్రి మండలం 9.ఇస్మాయిల్ చిన్న ఓబులేష్, చుక్కలూరు గ్రామం, తాడిపత్రి మండలం 10. చిన్న కతాలప్ప, బ్రాహ్మణ పల్లి గ్రామం, తాడిపత్రి మండలం

## రైతు పోరాటానికి తరలిరండి -ఎకరాకు 50వేలు నష్టపరిహారం చెల్లించాలి

ఉరవకొండ, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
గుత్తి పట్టణంలో ని వ్యవసాయ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ
అనంతపురం జిల్లాలో రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.
ఈ ఏడాది ఖరీఫ్‌లో అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. పండిన కొద్దిపాటి పంటలకు కూడా గిట్టుబాటు ధర అందడం లేదు.
ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు, దళారులు కుమ్మక్కయ్యారు. వరి, మొక్కజొన్న, వేరుశనగ, పత్తి ఇతరత్రా పంటలకు మద్దతు ధర ప్రకటించినా అందుకు అనుగుణంగా అమ్ముకునే పరిస్థితి లేదు.
గత ఏడాది వరి ధాన్యం క్వింటాల్ ధర రూ.2700 నుంచి రూ.2800 ఉంటే ఇప్పుడు రూ.1700 వరకు మాత్రమే పలుకుతోంది. అందుకే రైతాంగం తరఫున వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యాచరణ ప్రకటించారు.
ఈ శుక్రవారం ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద



ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి రైతు సమస్యలు తీర్చమని కోరతాము.ఈ సమావేశానికి జిల్లా రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని సంగిభావం తెలపాలని కోరాడు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఐటీ సోషియల్ మీడియా నాయకులు బ్రహ్మ రెడ్డి వరధరాజులు సుబ్బయ్య ఆచారి జ్ఞానేశ్వర్ రెడ్డి వేంకటేశ్వర్ తదితరులు పాల్గోన్నారు

## నిట్టూరులో రెవెన్యూ సదస్సు

యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని నిట్టూరు గ్రామంలో యాడికి మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ దీర్ఘకాలికంగా గ్రామాల్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఏమైనా సమస్యలు ఉంటే వాటిని వ్రాత మూలకంగా అర్జీల రూపంలో అధికారులకు అందిస్తే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు



తీసుకుంటామన్నారు, అనంతరం గ్రామంలోని పురాతనమైన కొలను అపరిశుభ్రంగా ఉండడంతో వాటిని అధికారులు గ్రామస్తులతో కలిసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల తహసిల్దారు ప్రతాపరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా బహుజన లాయర్స్ ఫోరం

అనంతపురం , డిసెంబర్ 12 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న జీవో ఎంఎస్ నెంబర్145 ను వెంటనే ఉపసంహరించుకోవాలని అనంతపురం కోర్టు లో ఉన్న ఎన్ డి పి ఎస్ చట్టపరిధిలోని కేసులను విచారించే న్యాయస్థానాన్ని అనంతపురం నుండి తిరుపతికి తరలించడానికి నిరసిస్తూ అనంతపురం జిల్లా కోర్టు ముందు అనంతపురం బార్ అసోసియేషన్ చేపట్టిన 8వ రోజు రిలే నిరాహార దీక్షకు మద్దతుగా బహుజన లాయర్స్ ఫోరం ఈరోజు 12.12.2024 తేదీన దీక్ష చేయడం జరిగింది.ఈ దీక్షలో బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణప్ప గారు, అడ్వైసర్ కమిటీ చైర్మన్,రిటైర్డ్ జిల్లా జడ్జ్ కిష్టప్ప గారు,జిల్లా అధ్యక్షులు మూర్తి గారు,జిల్లా ప్రధానకార్యదర్శి మహేశ్వరి గారు,ఉపాధ్యక్షులు అజీజ్




గారు%ఉ%శ్రీనివాసులు , గంగప్ప గారు,సహాయ కార్యదర్శి రవి కుమార్ గారు, గారు,శ్రీనివాసులు గారు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ వీర జవాన్ సుబ్బయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గం,నార్పల మండల కేంద్రంలోని ఆర్మీ వీర జవాన్ సుబ్బయ్య భౌతికాయనికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూల మాల సమర్పించి,నివాళు లర్పించి,వందనం చేశారు.వీర జవాన్ సుబ్బయ్య లేని లోటు ఎవరు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని కోరారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి,కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఉ ంటూ,ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న ఆర్మీ జవాన్లు నిజమైన హీరోలని కొనియాడారు.విధి నిర్వహణలో



తోటి జవాన్ లను కాపాడి,తన ప్రాణాలు పణంగా పెట్టిన భరత మాత ముద్దు బిడ్డ వీర జవాన్ సుబ్బయ్య యువత ఆదర్శంగా తీసుకుని,దేశాన్ని అసాంఘిక శక్తులు నుండి రక్షించేందుకు నడుము బిగించాలని కోరారు.ఆర్మీ వీర జవాన్ సుబ్బయ్య సైనికలాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

AP 4PG 13 12 2024 FRIDAY qxp_Layout 1 12-12-2024 10:32 PM Page 2



## వైసీపీ నాయకుని మృతికి సంతాపం తెలిపిన పలువురు నాయకులు




యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

యాడికి మండలము చిక్కేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగి చిన్న నారాయణ రెడ్డి బుధవారం కర్నూల్ నిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతు అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకొన్న తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి, యాడికి వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ గురువారం జే సి నారాయణ రెడ్డి స్వగృహం నందు వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, వల్లూరు వెంకటనాయుడు, సతీష్ నాయుడు, రామేశ్వర రెడ్డి, చిట్టెంరెడ్డి బాలరెడ్డి, కృష్ణ కుమార్, చిన్నోడు తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి 35వ గ్రామోత్సవం





యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో గురువారం శ్రీ అయ్యప్ప స్వామి 35వ గ్రామోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వేకువ జాముననే వేదపండితులు ఆలయ ప్రధాన అర్చకులైన నాగరాజు స్వామి ఆలయంలో గురుస్వాములు మరియు భక్తుల ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, స్వామివారి మూల విరాట్ కు ప్రత్యేక అభిషేకాలు తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అయ్యప్ప ఆలయం వద్ద నుంచి మండల కేంద్రంలోని పలు వీధుల గుండా గ్రామోత్సవాన్ని డప్పు కళాకారులతో, మేల తాళాలతో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప భజన పాటలతో స్వామి మాలదారులు నృత్యాలు చేస్తూ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో అయ్యప్ప మాలదారులు, భక్తులు పాల్గొన్నారు

## చలో గుంటూరు మాలల మహా గర్జన సభను విజయవంతం చేద్దాం



తాడిపత్రి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

చలో గుంటూరు మాలల మహా గర్జన సభను విజయవంతం చేద్దాం మాల మహానాడు అనంతపురం జిల్లా అధ్యక్షులు సజ్జలదిన్నె ఆనంద్ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్నటువంటి మాల జాతి బిడ్డలందరూ కలిసి వచ్చి ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని మరి ఎటువంటి పరిస్థితుల్లో కూడా వర్గీకరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఆమోదించకూడదు అని జాతి బిడ్డలు అందరు ఏకమై ప్రశ్నించాలని కోరుతూ పిలుపునిస్తున్నాం

## తల్లిపై కొడుకు కత్తితో దాడి



కదిరి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

ఫ్రీ ఫైర్ గేమ్ ఆడుతున్న సమయంలో ఫోన్లో డేటా అయిపోయిందని తల్లిని మొబైల్ అడిగినందుకు తల్లి ఫోన్ ఇవ్వలేదని తల్లి నిద్రిస్తున్న సమయంలో కొడుకు తల్లి మీద ఉన్న కోపంలో కత్తితో గొంతు పై దాడి చేయడం జరిగింది. పిల్లలకు మనము ఫోన్ ఇచ్చి చెడగొడుతున్నాం. బయటికి వెళ్లి ఆడుకోవాల్సిన వయసులో ఇంట్లో కూర్చుని ఫోను నొక్కుకుంటా ఫ్రీ ఫైర్ పబ్జి లాంటి గేమ్స్ ఆడుతూ వాళ్ళ మానసిక పరిస్థితి చాలా దెబ్బతింటుంది. అలాంటి సమయంలో మనం ఏది అడిగినా వాళ్ళు చాలా కోపంగా తీసుకుంటారు. అందుకే పిల్లలకు ఫోన్ నుండి చాలా దూరంగా పెట్టాలి

## తల్లిపై కొడుకు కత్తితో దాడి



శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

ఈరోజు శ్రీ సత్య సాయి జిల్లా కోడూరు గ్రామానికి చెందిన నందని, పుట్టపర్తి పట్టణంలో బ్రాహ్మణపల్లికి చెందిన షబానా ఈమెకి మాటలు రావు , వీరిద్దరికీ కూడా కుటుంబం పరిస్థితికి ఇబ్బందిగా ఉంది అని మా కి ఖిద్మత్‌బిఎబిఖల్క్‌బిచారిటబుల్‌బిట్రస్ట్ షామీర్ మా దృష్టికి రావడంతో తక్షణమే స్పందించి కుట్టు మిషన్ పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణమేడం చేతుల మీదుగా రెండు కుటుంబాలకి ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మా కమిటీ సభ్యులు షాకీర్,రామంజి, షమీ ఉల్లా, జావిద్, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులు, సచివాలయం సిబ్బందికి శిక్షణ తరగతులు



యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు మండల స్థాయి అధికారులు ఇంజనీరింగ్ అగ్రికల్చర్ సెరికల్చర్ మొదలైన సిబ్బందికి జరుగుతున్న ఆర్ జి ఎస్ ఏ కార్యాచరణ ప్రణాళిక 2024 - 25 పై శిక్షణ కార్యక్రమం రెండవ రోజైన గురువారం కొనసాగింది, ఈ సందర్భంగా ఎంపీడీవో వీర్రాజు, ఈ ఓ ఆర్ డి శశికళ తదితరులు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గురించి ఈ రెండు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమములో తెలుసుకున్న విషయాలతో గ్రామాల అభివృద్ధికి అవసం-మైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయల చెరువు సర్పంచ్ తలారి అరుణ, ఏపిఎం చంద్రశేఖర్, రాయలచెరువు పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, యాడికి సచివాలయం మూడు కార్యదర్శి రమేష్ రెడ్డి, ఐదవ సచివాలయం కార్యదర్శి శోభ తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## రైతు సమస్యలపై వైయస్సార్సీపి పోరు బాట..



పామిడి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం రోజున జరిగే రైతుల సమస్యలపై అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు నిర్వహించే భారీ ప్రదర్శనలో భాగంగా గుత్తి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందినటువంటి జడ్పీటీసీలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వివిధ అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలిసినగా కోరడం జరిగింది.రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను ఎండకడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రైతుకు పంటల బీమా పునరుద్ధరణ తదితర డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. పామిడి మండల స్థాయి అన్ని పక్షాలు మేధావులు రైతు సంఘాలు పాల్గొనాలి అని విజ్ఞప్తి,వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేయటం పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పోవటం జిల్లాలో కిసాన్ రైలును పునరుద్ధరించలేకపోవటం, పండ్ల తోటలను నిర్వీర్యం చేయటం తదితర అంశాలపై ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వటం జరుగుతుంది.కాబట్టి అందరూ పాల్గొని విజయవంతం చేయవలిసినగా వైఎస్ఆర్సిపి నాయకులు తెలపడం జరిగింది..

## అసౌకర్యాల నడుమ ఆర్టీసీ -ఇబ్బందుల్లో ఆర్టీసీ ప్రయాణికులు



ఉరవకొండ, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

ఉరవకొండ ఆర్టిసి బస్టాండ్ లో అసౌకర్యాలతో ప్రయాణికులు ఇక్కట్ల పాలవుతున్నారు. బస్టాండ్ లో ప్రయాణికులు కూర్చోవడానికి సరైన కుర్చీలు లేవు. కుర్చీలు విరిగిపోయినప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. తాగునీరు అంతంత మాత్రమే. దాహం వేస్తే డబ్బులు చెల్లించి నీటి బాటిల్స్ కొనాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక ఫ్యాన్లు సరిగా పనిచేయవు. శుభ్రత పాటింపు చర్యలపై మేనేజరు సిబ్బంది చోద్యం చూస్తున్నారు.

ప్రయాణికులను చేరవేత విషయంలో డొక్కు బస్సులతో గ్రామీణ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రయాణి-స్తున్నారు. అవి ఎక్కడపడితే అక్కడ మొరాయించటం, బ్రేక్ డౌన్ కావడం తదితర సమస్యలతో ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ క్రమంలో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలపై ఆధార పడాల్సి వస్తుంది. ఆర్టీసీకి ధీటుగా ప్రైవేటు వాహనాలు నడుస్తున్నాయి. దీంతో ఆర్టీసీ ఆదాయం గణనీయంగా తగ్గిపోతుంది. ప్రైవేటు వాహనాలు బస్టాండ్ సమీపంలో ఆపి నిత్యం వేలాది రూపాయలు గండి కొడుతున్న డిపో మేనేజర్ సిబ్బంది చోద్యం చూస్తున్నారు అనే విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ప్రయాణికులకు బస్టాండ్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించి, డిపో ఆదాయానికి బ్రేక్ పడటానికి కారణమైన ప్రైవేట్ వాహనాలు నియంత్రించడంలో చోద్యం చూస్తున్న మేనేజర్ పై చర్యలు చేపట్టాలని ప్రయాణికులు ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## కాల్ మనీ కి బలైపోయిన రైల్వే ఉద్యోగి



గుంతకల్లు, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

గుంతకల్లు పట్టణంలోని రైల్వే శాఖలో ఉద్యోగం చేస్తున్న కే.వీరేష్ కుమారుడు సుంకన్న (లేట్ ) అనే వ్యక్తి తన ఫ్రెండుకు వారం వడ్డీ ఇచ్చే వ్యక్తి దగ్గర ఇరువై లక్షల రూపాయలు తీసుకొని తనస్నేహితుడు కి ఇప్పించారు. అయితే తన స్నేహితుడు చెప్పా పెట్టకుండా ఇరువై లక్షలు తీసుకొని పారిపోవడంతో తను ఇప్పించిన డబ్బులకు తానే సొంతంగా వారం పది రూపాయలు వడ్డీతో ఇరువై లక్షల రూపాయలకు సంవత్సరం నుండి వడ్డీ కడుతూ వచ్చాడు. అయితే ఆ వడ్డీ వ్యాపారి ఒత్తిడికి తట్టుకోలేక నిన్నటి దినం అనగా 11-12-2024 రాత్రి అందరూ పండుకున్న సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అయితే ఇలాంటి వడ్డీ వ్యాపా-రస్తుల ఒత్తిడీల వల్ల ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దీని పైన జిల్లా పోలీస్ శాఖ సమగ్ర విచారణ చేసి ఆ మరణించిన కుటుంబసభ్యులకు రక్షణ కలిపించాలని జిల్లా ఎస్. పి. జగదీష్ మరియు గుంతకల్ డి. ఎస్. పి. శ్రీనివాసులు లకు పత్రిక ముకంగా తెలపడం ఇలాంటి వారిపైన వెంటనే చర్యలు తీసుకొని మృత్యుడు భార్య పిల్లలకు రక్షణ కలిపించి వారి భారీ నుండి కాపాడాలని అలాగే జిల్లా అంతయు ఇలాంటి రాష్ట్రంలో కాల్ మనీ చట్టంప్రకారం తీసుకువచ్చిన వడ్డీ వ్యాపారస్తులు తమ దందాలను కొనసాగిస్తూ కోట్లకు పడగలెత్తి, అమాయక ప్రజల ప్రాణాలను బలికొంటున్నారు. పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేసి ఇతని మరణానికి కారణమైన వారిని పట్టుకుని శిక్షించగలిగితే ఈ గుంతకల్లు పట్టణంలో ఇంకొకరు ప్రాణం పోకుండా ఉంటుందని,ఈరోజు కాల్ మనీకి బలైపోయిన కే. వీరేష్ కుటుంబానికి న్యాయం చేయాలని పోలీస్ డిపార్ట్మెంట్ ను ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎంపీపీ ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు శ్రీ అయ్యప్ప స్వామి 35వ గ్రామోత్సవం సందర్భంగా యాడికి అయ్యప్ప స్వామి మాలదారులకు, భక్తజనాలకు ఎంపీపీ దంపతులు బొంబాయి ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ముందుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం అన్నప్రసాదాలకు పూజ చేసి అయ్యప్ప స్వామి మాలదారులకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, వార్డ్ సభ్యులు గుంత తిరుపతి, సతీష్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, పఠాన్ దూద్ వలి తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు కోసం కొనసాగుతున్న విరాళాలు



అనంతపురం, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

50వేల రూపాయలు అందించిన రుద్రంపేట టీడీపి నాయకుడు భక్తవత్సలం, 31వ డివిజన్ కు చెందిన చర్లోపల్లి రామకృష్ణ మరో 50వేలు అందజేత

అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్ కు అందించిన నాయకులు

ఇద్దరు నాయకుల్ని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

సభ్యత నమోదును వేగంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## వివాహానికి వేడుకకు హాజరైన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండారపు శ్రీధర్ చౌదరి



కూడేరు, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కదరగుంట గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు చాకలి రాజు వివాహానికి గురువారం రోజున తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శివయ్య, వడ్డే తిమ్మప్ప, గణేష్,నారాయణస్వామి, సత్యనారాయణ, నూతన పాటి చలం జానకి నాథ్,మాజీ సర్పంచ్ ఓబుళపతి, తలారి ఓబన్న తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

## కొర్రకోడు రోడ్డు మలుపు వద్ద ప్రమాదం మహిళ మృతి



కూడేరు, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కొర్రకోడు గ్రామానికి చెందిన 13 మంది కూలి పనుల కోసం శివరాంపేటకు వెళ్లి కూలీ పనులను ముగించుకొని ఆటో కొర్రకోడు గ్రామానికి తిరిగి వస్తుండగా కొర్రకోడు కు సమీపాన రోడ్డు మలుపు వద్దకు రాగానే కొర్రకోడు నుండి ద్విచక్ర వాహనం (ఏపీ 04 బి జె 4856,) యమహా బైకు వేగంగా డ్రైవ్ చేస్తూ ఆటోను (ఏపీ 16 టి ఎఫ్ 7409) డి కొనడంతో ఆటోలో ఉన్న ముగ్గురు మహిళలతో పాటు గణేష్ అనే వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 45 సంవత్సరాలు గల ఒక మహిళ మృతి చెందింది. మిగతా ఇద్దరు మహిళలు , గణేష్ అనే వ్యక్తి ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు.

## కంకర క్వారీ మిషన్ లో పడి కూలి మృతి.



ఉరవకొండ, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

విడపనకల్ మండలం కడదరబెంచి వద్ద ప్రమాదవశాత్తు కంకర క్వారీ మిషన్ లో పడి బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ (19)అనే కూలి మృతి చెందారు. క్వారీ మిషన్ ఆన్ లో ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లుతెలిసింది. వెంటనే అక్కడ ఉన్న కూలీలు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## ఫుడ్ కమిషన్ చైర్మన్ విస్తృత పర్యటన

గోరంట్ల, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తృత పర్యటన చేస్తున్నారు.

ఇందులో భాగంగా హిందూపురం నుంచి బయలుదేరిన ఆయన గురువారం గోరంట్ల మండలం చేరుకున్నారు.పాలసముద్రం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు, స్టాక్ పరిశీలించారు. చిన్న పిల్లలతో ముచ్చటించారు. వారి సామర్థ్యం పరిశీలించారు.ఆయన వెంట శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీ వరలక్ష్మి, గోరంట్ల మండల ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత కొండసాని, ఇతర అధికారులు ఉన్నారు

AP 4PG 13 12 2024 FRIDAY qxp_Layout 1 12-12-2024 10:32 PM Page 4



# వన్ అండ్ ఓన్లీ రష్మిక .. ఒకే నెలలో రెండు 900 కోట్ల సినిమాలతో ఏ హీరోయిన్‌కి లేని రికార్డ్





ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో ఉన్న టాప్ మోస్ట్ హీరోస్ లిస్ట్ లో మన సౌత్ హీరోల పేర్లే ఎక్కువ కనిపిస్తాయి. వీరితో పాటుగా ఇండియన్ సినిమా టాప్ అండ్ బిజీ హీరోయిన్స్ లిస్ట్ తీసినా హిందీ హీరోయిన్స్ పేర్లు ఎక్కువ రావచ్చు కానీ ఒక్క హీరోయిన్ డామినేషన్ మాత్రం మామూలు లెవెల్లో లేదని చెప్పాలి. కాగా ఆ హీరోయిన్ నే నేషనల్ క్రష్ రష్మికా మందన్నా..

రష్మిక పరిచయం అవ్వడానికి సౌత్ నుంచే అయ్యినప్పటికీ ఇపుడు పాన్ ఇండియా సినిమాని రూల్ చేస్తుంది. కాగా రష్మిక హీరోయిన్ గా ఇపుడు చేస్తున్న లేటెస్ట్ చిత్రాలు చాలానే ఉన్నాయి కానీ తాను నటించిన లేటెస్ట్ భారీ చిత్రం ఒకటి మాత్రం ఇండియన్ సినిమాని షేక్ చేస్తుంది. ఆ సినిమానే పుష్ప 2 ది రూల్.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన ఈ చిత్రంలో రష్మిక తన పెర్ఫామెన్స్ తో పాటుగా బోల్డ్ హాట్ షోతో కూడా ఓ రేంజ్ లో అలరించింది. కాగా ఈ సినిమాతోనే రష్మికా తన కెరీర్‌లో మొట్టమొదటి 1000 కోట్ల క్లబ్‌లో చేరిన సినిమాలో నటించిన హీరోయిన్‌గా నిలిచారు. అయితే ఆమె ఇపుడు టోటల్ ఇండియన్ సినిమా దగ్గర ఒక ఇంట్రెస్టింగ్ అండ్ సెన్సేషనల్ రికార్డు తాను తన ఖాతాలో వేసుకున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

ఒక్క ఏడాది వ్యవధిలో అది కూడా ఒకే నెలలో యాదృచ్చికంగా ఆమె నటించిన సెన్సేషనల్ పెర్ఫామెన్స్ చిత్రాలు 900 కోట్లకి పైగా గ్రాస్ ని అందుకొని సంచలనం సెట్ చేసాయి. దీనితో ఇండియన్ సినిమా దగ్గర రష్మిక మందన్నాకి ఈ బోగ్ రికార్డు సొంతం అయ్యింది అని చెప్పాలి. మరి ఒక 900 కోట్ల సినిమా లేటెస్ట్ పుష్ప 2 అని అందరికీ తెలుసు. కానీ మరో సినిమా ఏదంటే .. సరిగ్గా ఇదే డిసెంబర్ 2023లో విడుదల అయ్యిన చిత్రం యానిమల్.

బాలీవుడ్ స్టారో హీరో రణబీర్ కపూర్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించారు. ఇలా ఒకే నెలలో రెండు సార్లు 900 కోట్ల బాక్సాఫీస్ కలెక్షన్స్ కొట్టిన వన్ అండ్ ఓన్లీ హీరోయిన్ గా ఇపుడు ఇండియన్ సినిమా దగ్గర నేషనల్ క్రష్ నిలిచింది. అంతేకాదు.. ఈ రెండు సినిమాల్లో కూడా హీరోలు రష్మిక కాళ్ళ దగ్గరే వచ్చారు అని మరో క్రేజీ కో ఇన్సిడెంట్ కూడా కలిసిన సంగతి అందరికీ తెలిసిందే. దాని తర్వాత బాక్సాఫీస్ దగ్గర కూడా ఇలా కలవడం గమనార్హం.

ఇక రష్మిక నుంచి ఇది మాత్రమే కాకుండా రానున్న రోజుల్లో పాన్ ఇండియా లెవెల్లో మరిన్ని చిత్రాలు ఉన్నాయి. వీటిలో ధనుష్ తో కుబేర.. అలాగే హిందీలో సల్మాన్ ఖాన్ మురుగదాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న సికందర్. అలాగే మరిన్ని ఇతర సినిమాలు చేస్తూ రష్మిక బాలీవుడ్ హీరోయిన్స్ కి సైతం గట్టి పోటీని ఇస్తూ టాప్ రేంజ్ లో దూసుకెళ్తుంది. ప్రస్తుతానికి పుష్ప 2 సక్సెస్‌ని రష్మిక ఎంజాయ్ చేస్తున్నారు.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ధనుష్‌తో కాంట్రవర్సీపై నయనతార ఓపెన్ క్లారిటీ .. ఇంత జరిగినా తగ్గట్లేదుగా





రీసెంట్‌గా సౌత్ ఇండస్ట్రీలో ఓ రేంజ్‌లో హైలైట్ అయిన పలు అంశాల్లో భారీ సినిమాల విడుదలలు మాత్రమే కాకుండా వాటితో పాటుగా పలు క్రేజీ కాంట్రవర్సీలు కూడా స్పెషల్ అటెన్షన్ ని తెచ్చుకున్నాయి . వీటిలో కొన్ని రోజులు అయినా మాంచి ఎంటర్టైన్మెంట్‌ని ఇచ్చిన కాంట్రవర్సీ మాత్రం తమిళ స్టార్ హీరో అండ్ హీరోయిన్లు ధనుష్ , నయనతారల కాంట్రవర్సీ అని చెప్పాలి.

భారీ మొత్తంలో డబ్బులకి తన పెళ్లి డాక్యుమెంటరీ హక్కులను పాపులర్ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్‌కి అమ్ముకున్న సంగతి తెలిసిందే. ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాణం వహించిన నానుమ్ రౌడీ దాన్ సినిమా తాలూకా విజువల్స్ ఒక మూడు సెకండ్స్ పాటు కనిపించడంతో ధనుష్ లీగల్ గా తన సినిమా కాపీ రైట్ ఇష్యూ రైజ్ చేసి నయన్ కి షాకిచ్చాడు.

అయితే ధనుష్ సైలెంట్ గానే నోటీసులు పంపితే దానిని నయనతార ఓపెన్ గా పెద్ద ప్రెస్ నోట్ రిలీజ్ చేసి బహిర్గతం చేసింది. ఇక అక్కడ నుంచి ఇద్దరి నడుమ మంచి మసాలా స్టార్ట్ అయ్యింది. మొదట నయన్‌కి చాలా మంది సపోర్ట్ చేసినప్పటికీ నెమ్మదిగా ధనుష్‌కి పాజిటివిటీ పెరగడం మొదలైంది. ఇలా ఇద్దరి నడుమ రగడ పెరుగుతూ వెళుతుంది.

మరి ధనుష్ తనకి 10 కోట్లు కట్టాలని నయన్‌ని ఇరికిస్తే నయన్ ఏమో ఇన్ డైరెక్ట్ గా పలు వార్నింగ్స్ కూడా ఇచ్చేది. ఇలా ఈ హైడ్రామా ఇపుడు ఒక రియాలిటీకి వస్తుంది. లేటెస్ట్‌గా నయనతార ఈ కాంట్రవర్సీపై డైరెక్ట్‌గానే ఓపెన్ అయ్యింది. తాను ఏం చెప్తుందంటే.. తాము డాక్యుమెంటరీ సమయంలోనే ఆ సినిమా విజువల్స్ కోసం ధనుష్ ని అప్రోచ్ కావడానికి ట్రై చేసాం అని నయన్ తెలిపారు. తన దగ్గర నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుందాం అనే అనుకున్నాము కానీ అతను అందుబాటులో లేడు అని చెప్పింది.

అలాగే తాము ఆ సినిమా నుంచి కేవలం నాలుగు లైన్స్ మాత్రమే తీసుకుందాం అనుకున్నాము కానీ అది కూడా కుదరలేదు. అయినా తమ డాక్యుమెంటరీలో చూపించిన విజువల్స్ కూడా అప్పుడు యూనిట్ సభ్యులు సెల్‌ఫోన్ కెమెరాతో చిత్రీకరించినవి మాత్రమేనని నయనతార తెలిపారు. ఇవి కేవలం షూట్ మధ్యలో విజువల్స్ అని.. వాటికి కూడా అభ్యంతరం చెప్పడం తనకు నచ్చలేదు అన్నట్టు వ్యాఖ్యానించింది

ధనుష్ తమకి మంచి ఫ్రెండ్ అయినప్పటికీ ఇలా జరిగిపోయింది అని నయనతార తెలిపారు. అయినా తాను భయపడటం లేదని.. నేను ఏదన్నా తప్పు చేస్తే భయపడాలి తప్ప.. నేను తప్పు చెయ్యలేదు కాబట్టి భయపడను అని ఈ వివాదంపై కీలక కామెంట్స్ చేసింది. దీనితో వీరి కాంట్రవర్సీలో ఫైనల్ గా ధనుష్ పై కామెంట్స్ చేయడం కోలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఇది పక్కన పెడితే ధనుష్ , నయనతారలు పలు చిత్రాలు చేస్తూ బిజీగా ఉన్నారు.

# వికటకవి వెబ్ సిరీస్ రివ్యూ అండ్ రేటింగ్

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలోని అమరగిరి ప్రాంతంలోని దేవతల గుట్ట ఆటవీ ప్రాంతంలో మిస్టరీగా ప్రజలు జ్ఞాపకశక్తి కోల్పోయి గతం కోల్పోతుంటారు. ఈ మిస్టరీని ఛేదించడానికి ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన విద్యార్థి రామకృష్ణ (నరేష్ అగస్త్య) డిటెక్టివ్ అవతారం ఎత్తి అమరగిరి చేరుకొంటాడు.

అమరగిరి గ్రామస్థులు ఎందుకు గతాన్ని మరిచిపోతుంటారు? దేవతల గుట్టలో అగ్ని వర్షం కురువడానికి దేవత శాపమే కారణమా? ఇంతకు రామకృష్ణ ఎవరు? అమరగిరికి రామకృష్ణ ఎందుకు వెళ్లాడు? రామకృష్ణను ఆ గ్రామ పెద్ద రాజ నర్సింహా రావు (సిజ్జు), ఎమ్మెల్యే రఘుపతి (రఘు కుంచె) ఎందుకు అడ్డుకున్నారు? మహాదేవ్ (తారక్ పొన్నప్ప)కు రామకృష్ణ ఉన్న రిలేషన్ ఏమిటి? లక్ష్మీ (మేఘా ఆకాశ్)తో ప్రేమ బంధం ఎలా సాగింది? సౌత్ పాకిస్థాన్ ఏర్పాటు లక్ష్యంగా అజయ్ ఖాన్ చేసిన దుష్ట ప్రయత్నాలను రామకృష్ణ ఎలా తిప్పికొట్టాడు? అనే ప్రశ్నలకు సమాధానమే వికటకవి వెబ్ సిరీస్ కథ.

వికటకవి కథ విషయానికి వస్తే.. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం బ్యాక్ డ్రాప్‌తో స్టోరీ 70వ దశకంలో ప్రారంభమవుతుంది. అటవీ ప్రాంతంలో ఓ ప్రదేశానికి వెళ్లిన వారంతా గతాన్ని మరిచిపోవడమనే పాయింట్‌తో ప్రేక్షకుడిని కథలోకి దర్శకుడు ప్రదీప్ మద్దాలి తీసుకెళ్లిన తీరు బాగుంది. చిన్న చిన్న ట్విస్టులతో ప్రతీ ఎపిసోడ్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన విధానం బాగుంది. ఫ్లాష్ బ్యాక్‌ను డీల్ చేసిన విధానం, పాత్రలను కథలోకి జొప్పించిన విధానం ఆయన ప్రతిభకు అద్దం పట్టింది. ఎమోషన్స్‌తోపాటు యాక్షన్ పార్టుగా తీర్చిదిద్దిన తీరు మెప్పించేలా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. రామకృష్ణగా నరేష్ అగస్త్య బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడనే కంటే.. వెబ్ సిరీస్‌ను మొత్తం తన భుజాల మీద మోశాడనే చెప్పాలి. రామకృష్ణగా మాత్రమే కనిపిస్తూ.. మెచ్యూరిటీతో కూడిన నటనను ప్రదర్శించాడు. తన కెరీర్‌లో ఈ వెబ్ సిరీస్ ద్వారా బెస్ట్ ఇచ్చాడనే ఫిలింగ్ కల్పించాడు. రాజాగా సిజ్జు హుందాతనంతో కనిపించాడు. ఎమ్మెల్యే రఘుపతిగా మరోసారి రఘు కుంచె చెలరేగిపోయాడు. పవర్‌ఫుల్ విలనిజంతో నటుడుగా తన రేంజ్ ఏంటో చెప్పకనే చెప్పాడు. మహదేవగా తారక్ పొన్నప్ప, లక్ష్మీగా మేఘా ఆకాశ్, మిగితా పాత్రల్లో కనిపించిన వారాంత ఉత్తమ నటనను ప్రదర్శించారు.

మిస్టరీ, సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు ఏం రేంజ్ మ్యూజిక్ కావాలో ఆ స్థాయిలో అజయ్ అరసదా సంగీతాన్ని అందించాడు. సోషబ్ సిద్ధిఖీ సినిమాటోగ్రఫి సిరీస్‌ను రిచ్‌గా మార్చింది. స్టోరీ ఎలిమెంట్స్‌కు తగినట్టుగా కలర్ టోన్ ఉపయోగించిన తీరుతొ సన్నివేశాలు మరింత రిచ్‌గా కనిపించాయి. ఎడిటింగ్ విభాగం పనితీరు బాగుంది. సీజీ వర్క్‌పై మరింత దృష్టిపెట్టాల్సి ఉండాల్సిందనిపిస్తుంది. రజనీ తాళ్లూరి నిర్మాతగా అనుసరించిన ప్రొడక్షన్ వ్యాల్యూస్ హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి.

దేశభక్తి, రూరల్ డ్రామా, మిస్టరీ, సస్పెన్స్, యాక్షన్ తదితర అంశాలను కలబోసి రూపొందించిన థ్రిల్లర్ మూవీ వికటకవి. ఈ మధ్యకాలంలో వచ్చిన వెబ్ సిరీస్‌లో ది బెస్ట్ అనే ఫీలింగ్ కల్పిస్తుంది. యాక్టర్ల పెర్ఫార్మెన్స్, టెక్నీషియన్స్ పనితీరు ఈ సినిమాను అత్యంత బలంగా మార్చాయి. తెలంగాణ డైలాగ్స్ పర్‌ఫెక్ట్ సింక్‌లో పేలాయి. కథాపరంగా, మేఘా ఆకాశ్ క్యారెక్టర్ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉండేదనిపిస్తుంది. ఓవరాల్‌గా నిరాశపరచకుండా.. మంచి అనుభూతిని కలిగిస్తుంది. జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. మీకు తీరిక ఉన్న సమయంలో చూస్తూ చక్కగా ఎంజాయ్ చేయవచ్చు. డోంట్ మిస్ ఇట్.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com